క్లుప్తంగా

చెత్తాచెదారం తొలగింపు


పనులు పరిశీలిస్తున్న డీపీవో, అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

ఇచ్చోడ: మండల కేంద్రం లోని తాత్కాలిక బ స్టాండ్ వద్ద పేరుకుపోయిన చెత్తను అధికారులు తొలగించారు. గాడి తప్పిన ప్రత్యేక పాలన శీర్షికన సోమవారం 'సాక్షి' లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఇన్‌చార్జి డీపీవో ఫణీందర్‌రావు సోమవారం ఇచ్చోడను సందర్శించారు. భీమన్నగుట్ట, సూభాష్‌నగర్ కాలనీలో పర్యటించి మిషన్ భగీరథ నీటి సరఫరాను పరిశీలించారు. నీటిసరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రజలు రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. వసూల్ చేసిన ఇంటి ట్యాక్స్‌లను వెంటనే ట్రెజరీలో జమ చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో ల క్ష్మణ్, ఎంపీవో సాయిప్రసాద్, ఇన్‌చార్జి ఈవో సూర్యప్రకాశ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

దేశ భవిష్యత్ కోసం బీజేపీని గెలిపించాలి

ఇచ్చోడ: దేశ భవిష్యత్ కోసం బీజేపీని గెలిపించాలని బీజేపీ నాయకులు దయకర్‌రెడ్డి, గట్టు మహేందర్, పెందుర్ తుల్సీరాంలు అన్నారు. సోమవారం మండలంలోని దాబా(కె), హీరపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతిఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రిజర్వేషన్ల రద్దుపై కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో సాయరెడ్డి, అంబేకర్ పాండురంగ్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధికూలీలకు అంబలి పంపిణీ


అంబలి పంపిణీ చేస్తున్న జయచంద్ర

ఉట్నూర్‌రూరల్: మండుతున్న ఎండల్లో ఇటు ప్రజలు, అటు కూలీలు అల్లాడిపోతున్నారు. ఈతరుణంలో సామాజిక కార్యకర్త, యువ నాయకుడు జయచంద్ర ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలకు, మండలంలోని లక్కారం గ్రామంలో ప్రజలకు అంబలి పంపిణీ చేశారు. ఎండల్లో పనులు చేస్తున్న సమయంలో జాగ్రత్తలు పాటించాలని తలపాగ, నీళ్ల ఎక్కువగా తాగాలని పలు సలహా సూచనలు చేశారు.

గుడిసెలు తొలగించాలి


పంచాయతీ కార్యదర్శి గజానన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆదివాసీలు

బేల: మండల కేంద్రం పరిధిలోని బురాన్‌పూర్ శివారులో సర్వే నం. 29/ఏలో నిబంధనలకు విరుద్ధంగా వేసిన గుడిసెలను తొలగించాలని సోమవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి గట్లి వార్ గజానన్‌కు ఆదివాసీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా రాయిసెంటర్ మండల అధ్యక్షుడు కొరంగే సోనేరావు మాట్లాడుతూ.. సర్వే నం.29/ఏ భూ వివాదంపై హైకోర్టులో కేసు కొనసాగుతుందన్నారు. మళ్లీ ఇటీవల పలువురు గిరిజనేతరులు ఆ భూమిలో గుడిసెలు వేస్తున్నారని, దీన్ని వెంటనే నిలిపివేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొడప రవి, ఆడ సంతోష్, కొడప జల్పత్ రావు, భీంరావు, మెస్రం జంగు పాల్గొన్నారు.

'మతోన్మాద బీజేపీని ఓడించాలి'

ఎదులాపురం: ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను ఎంపీగా గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంకా రాఘవులు, బండి దత్తాత్రి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్‌నగర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మతోన్మాద విధానాలు అవలంబిస్తూ.. ప్రజలను మతం ఆధారంగా విభజిస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు. నేతలు పూసం సచిన్, మంజుల, అరిఫా, పోసాని, ప్రభు, ఉస్మాన్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ప్రచారం

బోథ్: మండలంలోని మర్లపెల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బీజేపీకి మద్దతుగా సోమవారం ప్రచారం నిర్వహించారు. బీజేపీతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమన్నారు. గోడం నగేశ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కుడాల స్వామి, అన్నపాక, అశోక్, కారెం రవి, అడ్డిగ స్వామి, లడేవార్ తుకారాం, ఎడ్ల గంగాధర్ పాల్గొన్నారు.

నిరుపయోగంగా సెగ్రిగేషన్ షెడ్లు

- ప్రత్యేక పాలనలో పట్టింపు కరువు
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం
- పట్టించుకోని అధికారులు


ఇచ్చోడలో నిరుపయోగంగా మారిన సెగ్రిగేషన్ షెడ్డు

ఇచ్చోడ: చెత్తతో సంపద సృష్టిపై పట్టింపు కరువైంది. గ్రామాల్లో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్లు నిరుపయోగంగా మారాయి. ప్రత్యేక పాలనలో ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. గత ప్రభుత్వ హయాంలో ప్రతీ పంచాయతీకి ఉపాధి నిధుల ద్వారా సెగ్రిగేషన్ షెడ్లను నిర్మించారు. స్వచ్ఛభారత్, సర్వేక్షణ్ గ్రామీణ్ పథకాలలో భాగంగా చాలా చోట్ల వీటిని ఉపయోగించి సంపదనను సృష్టించారు. కానీ ప్రత్యేక అధికారుల పాలనలో గాలికి వదిలేశారు.

అధికారుల నిర్లక్ష్యం

గ్రామాల్లో పారిశుధ్య నిర్మూలన కోసం ప్రతిరోజు తడి, పొడి చెత్తను సేకరించి వాటిని సెగ్రిగేషన్ షెడ్లకు తరలించి సేంద్రియ ఎరువులు తయారు చేసి పంచాయతీలు సంపద సృష్టించే విధంగా ప్రణాళికను రూపొందిచారు. కానీ సర్పంచులు కాలం పూర్తి కావడం, ప్రత్యేకాధికారుల పాలనలో అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. ప్రసుతం ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులలో లేదా రోడ్ల పక్కన పడేస్తున్నారు.

ఎరువుల తయారీ ఇలా..

గ్రామాల్లో సేకరించిన తడి, పొడి చెత్తను వేరు చేస్తారు, తడి చెత్తను డీ కంపోస్ట్ చేయడంతో రెండు రోజుల్లో పూర్తిగా కుళ్లిపోతుంది. దీనిని సెగ్రిగేషన్ షెడ్లులో ఉన్న బెడ్‌పై వేయడంతో అప్పటికే బెడ్‌లో ఉన్న వాన పాముల చెత్తను సేంద్రియ ఎరువులుగా మారుస్తాయి. సేంద్రియ ఎరువుల తయారీకి ఉపయోగపడే వానపాములకు పోషకాలను కూడా అందిస్తారు. వానపాములు తడి చెత్తను పూర్తిగా సేంద్రియ ఎరువుగా మారుస్తాయి. ఇలా వారంలో దాదాపుగా ఒక్కటి నుంచి 2 క్వింటాళ్ల సేంద్రియ ఎరువు తయరవుతుంది. తయారు చేసిన సేంద్రియ ఎరువులను 20, 50 కిలోల బస్తాల్లో విక్రయిస్తారు.

కమిషనర్ పర్యటనతో..

గ్రామాల్లో సేకరించిన చెత్తను వృథాగా పడేయకుండా తడిపొడి చెత్తను వేరు చేసి సెగ్రిగేషన్ షెడ్ల ద్వారా సేంద్రియ ఎరువులను తయారు చేయాలని పంచాయతీ రాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్ జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా పర్యటనలో భాగంగా వారం కిందట ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్‌లో సెగ్రిగేషన్ షెడ్డును పరిశీలించారు. గ్రామ పంచాయతీలకు ఆదాయం వచ్చే విధంగా ప్రభుత్వం సెగ్రిగేషన్ షెడ్లను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు.దీంతో మూలన పడిన సెగ్రిగేషన్ షెడ్ల వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

ఆత్రం సుగుణను గెలిపించాలి


తలమడుగు: ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ గణేశ్‌రెడ్డి


కైలాస్‌నగర్: అభివాదం చేస్తున్న నాయకులు


ఇచ్చోడ: పార్టీలోకి ఆహ్వానిస్తున్న అశ్విన్‌రెడ్డి

తలమడుగు: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బరంపూర్, నర్సాపూర్, మదనాపూర్, కొలంగుడ, నందిగామ, కొత్త నందిగామ, రేకులగూడ, గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ గత పదేళ్లలో పేదలకు చేసిందేమి లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్యాణలక్ష్మి, రాజేశ్వర్, మాజీ జెడ్పీటీసీ బాబన్న, ప్రకాష్‌రావు, వెంకన్న యాదవ్, పోశెట్టి, దేవన్న, నారాయణ, ప్రతాప్ పాల్గొన్నారు.

సిరికొండ: ఎంపీపీ పెందూర్ అమృతరావు కాంగ్రెస్‌లో చేశారు. సోమవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సమక్షంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు బోయిన్‌వాడ్ అమోల్, మాణిక్‌రావు, ప్రహ్లద్, మారుతి పాల్గొన్నారు.

ఇచ్చోడ: ఆదిలాబాద్ పార్లమెంట్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏలేటి అశ్వీన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కేశవపట్నం, ఎల్లమ్మగూడలో ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆరు గ్యారంటీలో మిగిలిన పథకాలను కూడా అమలు చేస్తాడన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిముద్‌ఖాన్, మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, బద్దం పురుషోత్తం రెడ్డి, ఆజీం పాల్గొన్నారు.

మాదిగల మద్దతు హర్షనీయం

కైలాస్‌నగర్: బీజేపీ ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేసిందని, ఈ ఎన్నికలలో ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం ప్రజాసేవభవన్‌లో పలువురు మాదిగ సంఘ నాయకులు కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించారు. మాదిగలు కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించడం హర్షనీయమన్నారు. బడుగు బలహీన వర్గాలు, దళితుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మల్యాల మనోజ్, మోతే బారిక్‌రావు, నక్క రాందాస్, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

ఓర్వలేకనే అసత్య ప్రచారం

ఒక దళిత, బహుజన బిడ్డనైన తాను కాంగ్రెస్ చేరడాన్ని ఓర్వలేకనే బీజేపీ నాయకులు సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేస్తున్నారని న్యాయవాది మేకల మధుకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రజాసేవా భవన్‌లో మాట్లాడారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉద్యోగానికి రాజీనామా చేశాకే మంత్రి సీతక్క సమక్షంలో తాను కాంగ్రెస్‌లో చేరానన్నారు.

బోథ్: గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఏఐసీసీ విచార్ విభాగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ సొనాలలో ఉపాధి కూలీలతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి సీతక్కకు ఫోను చేసి ఉపాధిహామీ కూలీలతో మాట్లాడించారు.

- అభివృద్ధి కావాలంటే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని జిల్లా అధికార ప్రతినిధి చంటి అన్నారు. సోమవారం మండలంలోని అందూరు, నారాయణపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆత్రం సుగుణను గెలిపించాలని కోరారు. కుంరం కోటేష్, ఉమేష్, ఆత్రం మహేందర్ పాల్గొన్నారు.

కైలాస్‌నగర్: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని సోమవారం ఆ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలోని సుందరయ్యనగర్, సాత్ పార్క్ కాలనీల్లో ఓటు అభ్యర్థించారు. చంద్రశేఖర్, గోవర్ధన్ రెడ్డి, రహీమ్ ఖాన్, దామోదర్ రెడ్డి, రెండ్ల రాజన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

నేరడిగొండ: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. భీంపూర్ మండలం కరంజి(టి) గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మాధవ్ ఉద్ధవ్, మర్ల సోమయ్య, లక్ష్మయ్య, పోచవర్ నారాయణ, గుర్లా మధులు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరడం జరిగిందన్నారు.

ఆదరించండి.. అభివృద్ధి చేస్తా

- కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ


ప్రచారం చేస్తున్న ఆత్రం సుగుణ

ఇంద్రవెల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో ఆదరిస్తే అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ అన్నారు. సోమవారం మండలంలోని అంజీ, సకారంతండా, మారుతిగూడ, హీరపూర్ గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్, బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు ఇప్పటికే ఎన్నో పదవులు అనుభవించి, ఆదివాసీ గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి చే యాలేదన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాడితే తనపై గత ప్రభుత్వం 50కి పైగా కేసులు నమోదు చేసిందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కారించేందుకే ఉపాధ్యాయురాలుగా రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. నాయకులు ముఖడే ఉత్తం, మెస్రం నాగ్‌నాథ్, మీర్జా యాకుబ్‌బేగ్, సోమోరే నాగోరావ్, జహీర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

తాంసి: భీంపూర్ మండలంలోని కరంజి(టి) గ్రా మానికి చెందిన పలువురు సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. మండల నాయకుడు దేవారెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు నియోజకవర్గ ఇన్‌చా ర్జి ఆడే గజేందర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన ఉద్ధవ్, సోమయ్య, మధు, నారాయణ, భీంరావు పార్టీలో చేరారు.

కొనసాగుతున్న శిక్షణ శిబిరం

తాంసి: మండల కేంద్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏ ర్పాటు చేసిన తైక్వాండో శిక్షణ శిబిరం కొనసాగుతోంది. శిక్షకుడు వీరేష్ విద్యార్థులకు ఐదు రోజులుగా తైక్వాండోపై శిక్షణ ఇస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రశంసాపత్రాలు అందజేత

బోథ్: మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన విద్యార్థులు సోమవారం జిల్లా కలెక్టర్ రాజార్షి షా చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ స్వర్ణలతను, విద్యార్థులను అభినందించారు.

అనారోగ్యంతో కాంగ్రెస్ నాయకుడి మృతి

నార్నూర్: మండలంలోని తాడిహత్నూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేతావత్ బిక్కు అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి అజ్మీరా శ్యామ్‌నాయక్ నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకుడిగా, గ్రామ పంచాయతీ కారోబారిగా ఎన్నో సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు. అనంతరం నిర్వహించిన అంతక్రియలో జెడ్పీ చైర్మన్ పాడే మోశారు.

అ'పూర్వ' సమ్మేళనం



ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని యాపల్‌గూడ పదో తరగతి 2005 బ్యాచ్ చెందిన వి ద్యార్థులు సోమవారం యాపల్‌గూడలోని రు క్మిణి గార్డెన్‌లో అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. అందరూ ఒకచోట చేరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనాడు విద్యబుద్దులు చెప్పిన గురువులకు పాదాభివందనం చేసి సన్మానించారు. ఉపాధ్యాయులు లింగన్న, సురేశ్‌రెడ్డి, గంగారెడ్డి, చంద్రశేఖర్, ప్రకాష్, దత్త య్య, నాగయ్య, మహేందర్, దేవిదాసులు హా జరై విద్యార్థులతో జ్ఞాపకాలను పంచుకున్నారు.

పార్టీలకు అతీతంగా ఓటు వేసి గెలిపించండి


మాట్లాడుతున్న రాథోడ్ సుభాష్

ఎదులాపురం: ఏళ్లుగా ఆదిలాబాద్ పార్లమెంట్ అభివృద్ధికి నోచుకోలేదని ఈసారి పార్టీలకు అతీతంగా ఓటువేసి తనను గెలిపించాలని ఆదిలాబాద్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రాథోడ్ సుభాష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో సోమవారం మాట్లాడారు. తనను ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపుతా అన్నారు. సమావేశంలో గోవింద్ రావ్, బాలాజీ, సాయికుమార్, అంబాదాస్, గోరత్, తరుణ్, కిట్టు పాల్గొన్నారు.

'బీజేపీవి నీచ రాజకీయాలు'


రాంపూర్‌లో మాట్లాడుతున్న కంది శ్రీనివాస రెడ్డి

జైనథ్: దేవుడి పేరుతో బీజేపీ నీచ రాజకీయాలు చేస్తోందని కాంగ్రెస్ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని భోరజ్, సిర్సన్న, గూడ, రాంపూర్, గిమ్మ, ఆకోలి, కేదర్‌పూర్, కోర్ట, పూసాయి, పిప్పర్‌వాడ, మాండగాడ, కామాయి, డొల్లార, ఫౌజ్‌పూర్, తరోడ, హషీంపూర్, నిరాల, బాలాపూర్, ఆకుర్ల, సావాపూర్, లేకర్‌వాడ, పెండల్‌వాడ, సాంగ్వి, కౌఠ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాముడిని మొక్కుతామని, బీజేపీ తొక్కుతామని వ్యాఖ్యానించారు. వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున స్థానికులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, జెడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్ రెడ్డి, ముడుపు ప్రభాకర్ రెడ్డి, శంతన్ రావ్, కలాల శ్రీనివాస్, గడ్డం జగదీశ్ రెడ్డి, అల్లూరి పోతారెడ్డి, వైద్య ఉమేష్ పాల్గొన్నారు.

మళ్లీ బీజేపీదే విజయం

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఉట్నూర్‌రూరల్: ఎంపీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. సోమవారం మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్‌తో కలిసి పట్టణ కేంద్రంలోని మాజీ ఎంపీ నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ఎక్కడా చూసిన బీజేపీకే ప్రజల మద్దతు లభిస్తుందని, ఇందుకు నిదర్శనమే కాగజ్‌నగర్ సభ అన్నారు. ఎండను సైతం లెక్క చేయకుండా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సభను విజయవంతం చేశారన్నారు. బూటకపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు కొలిపాక రాజశేఖర్, కొండేరి రమేశ్, రితేశ్ రాథోడ్, లింగాగౌడ్, రాజేశ్వర్, దావులే బాలాజీ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్: ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలు మోదీ హయాంలో పరిష్కారం అయ్యాయని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాంనగర్‌లో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ ప్రధాని అయిన తర్వాత అయోధ్య రామ్‌మందిర నిర్మాణం, ఆర్టికల్ 370 రద్దు పరిష్కారమైందన్నారు. అమలుకాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మూడోసారి మోదీని ప్రధాని చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆదినాథ్, జ్యోతిరెడ్డి, వేదవ్యాస్, జ్యోతి, మటోలియా, రఘుపతి పాల్గొన్నారు.

'కేసీఆర్ సత్తా చాటుదాం'


గుడిహత్నూర్: ప్రచారం చేస్తున్న నాయకులు

గుడిహత్నూర్: ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించి బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సత్తా చాటుదామని ఎంపీపీ కేంద్రే జ్ఞానోబా అన్నారు. మండలంలోని కొల్హారీ గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఆయన వెంట నాయకులు వెంకట్‌రావ్ కేంద్రే, రమేశ్‌జాదవ్, గజానంద్ గిత్తే, బొజ్జ నారాయణ, శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన వారసంతలో బీఆర్‌ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి తెలంగాణ తల్లి చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్, సుఫీయన్, విజయ్‌కుమార్, మీర్జా జీలానిబేగ్, పోటే సాయినాథ్, శివాజీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేరడిగొండ: పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని ఎంపీపీ రాథోడ్ సజన్ కోరారు. సోమవారం మండలంలోని వడూర్, రేంగన్‌వాడి, బొందిడి, సుర్దాపూర్, దర్బ, దర్బతండా గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. బీఆర్‌ఎస్ హయాంలో ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఏలేటి మహేందర్ రెడ్డి, అంబేకర్ పండరి, జహీర్, ఏలేటి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

బేల: బీఆర్‌ఎస్ ప్రజల పార్టీ అని మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుతో కలిసి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రజలను ఓట్లు అడిగే హక్కు బీఆర్‌ఎస్‌కే ఉందన్నారు. అబద్ధపు హామీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేసి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రావుత్ మనోహర్, ఠాక్రే గంభీర్, జక్కుల మధుకర్, సతీష్‌పవార్, తన్వీర్‌ఖాన్ పాల్గొన్నారు.

బోథ్: బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును ఎంపీగా గెలిపించాలని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని గుర్రాలతండా, గుట్టపక్కతండా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. కేసీఆర్ హయంలో ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, అల్లకొండ ప్రశాంత్, మునేశ్వర్, బాబుసింగ్, రూప్‌చంద్, సుధీర్, ఈశ్వర్, సంతోష్, నరేందర్, పాల్గొన్నారు.

గోడం నగేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి


సిరికొండ: ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

తలమడుగు: బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ మండల అధ్యక్షుడు స్వామి, సీనియర్ నాయకులు కనపర్తి చంద్రకాంత్ అన్నారు. సోమవారం మండలంలోని కొత్తూరు, జోర్లీ, తలమడుగు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బోండ్ల వెంకటస్వామి, దేవన్న, కిరణ్, నారాయణ రెడ్డి, రవీందర్ రెడ్డి, అశోక్, నగర్జున్ రెడ్డి, ఉత్తమ్, సుభాష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సిరికొండ: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని మండల అధ్యక్షులు బోయిన్‌వాడ్ అమోల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. బీజేపీ అధికారంలో ఉంటేనే దేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మాణిక్‌రావు, బాలాజీ, గంగాధర్, మారుతి పాల్గొన్నారు.

బేల: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని మండల అధ్యక్షుడు దత్తా నిక్కమ్ అన్నారు. సోమవారం మండలంలోని చప్రాలలో ఎన్నికల ప్రచారం చేశారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు ఠాక్రే మురళీధర్, బోనిగిరివార్ గణేష్, రామెల్లి మోరేశ్వర్, ఠాక్రే సందీప్, బొడకుంటి రాకేశ్, వాడయి వివేక్, రాము పాల్గొన్నారు.

తాంసి: బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్‌ను గెలిపించాలని తాటిపెల్లి జెడ్పీటీసీ రాజు కోరారు. సోమవారం మండలంలోని బండల్‌నాగాపూర్, సావర్గాం గ్రామాల్లో ప్రచారం చేశారు. ఎంపీపీ మంజుల ఇంటికి వెళ్లి కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. నాయకులు సంతోష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సదానంద్, లస్మన్న, నారాయణ, రాజు, పరమేష్ పాల్గొన్నారు.

నేరడిగొండ: మరోసారి మోదీయే ప్రధానమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి, వడూర్ శక్తి కేంద్ర ఇన్‌చార్జి చొక్కపల్లి రాములు అన్నారు. సోమవారం బొందిడి, సుర్థాపూర్, రేంగన్‌వాడి, దర్బ, దర్బతండా, దంశతండా గ్రామాల్లో ప్రచారం చేశారు. ఇంటింటికి తిరుగుతూ ఓటు అభ్యర్థించారు. నాయకులు రాఘవులు, కృష్ణ, భీంరావ్, గాదె శంకర్, తీగల నవీన్, సరసాని మహేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

సమావేశానికి తరలిరండి

బోథ్: ఇచ్చోడ మండల కేంద్రంలో కాంగ్రెస్ బూత్ లెవెల్ సమావేశానికి ప్రతీ కార్యకర్త తరలిరావాలని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. అభినందన ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందన్నారు.